క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని సీతా రాంపురం, తిమ్మారెడ్డిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని జేఈ వి.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ల పరిధిలో లైన్ల మరమ్మ తుల నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించాలని కోరారు.

ముగిసిన నాగార్పమ్మ కొలుపులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని శీలం వారిపల్లెలో 5 రోజులుగా జరుగుతున్న గ్రామ దేవత నాగార్పమ్మ కొలుపులు వైభవంగా ముగిశాయి. భక్తులు పొంగళ్లతో ఊరేగింపుగా మేళతాళాలతో ఆలయానికి చేరుకుని ప్రదక్షిణ చేశారు. అనంతరం అభిషేకం, ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మెనూ సక్రమంగా అమలు చేయాలి

హనుమంతునిపాడు: జగనన్న గోరుముద్ద పథ కంలో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్‌బాబు అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెనూను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి రాగిజావ ఇవ్వాలన్నారు. వంటశా లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

పీర్లచావిడికి రూ.30 వేల విరాళం

పామూరు: మండలంలోని ఇనిమెర్ల గ్రామం వద్ద ఉన్న పీర్ల చావిడికి మండలంలోని చట్టుమడుగు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, దాత రమణయ్య రూ.30 వేల విరాళం అందజేశారు. హిందు, ముస్లింలు మతసామరస్యంతో నిర్వహించుకునే పీర్లపం డుగను త్వరలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన


పందువలో పోలింగ్‌బూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: మండలంలోని పందువ పంచాయతీ 4వ వార్డుకు ఈనెల 19వ తేదీన జరగనున్న నేప థ్యంలో పోలింగ్‌బూత్‌ను ఎంపీడీఓ టి.సు కుమార్ గురువారం పరిశీలించారు. పం దువలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్ పరిశీలించారు. పోలింగ్ బూత్ చుట్టూ ఉన్న చిల్లచెట్లను తొలించారు. పోలింగ్ బూత్‌లోకి వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెం ట్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

ఎంవీఐ యాక్టు నిబంధనలు పాటించాలి


వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎంవీఐ జగదీష్

టంగుటూరు: వాహనదారులు ఏంవీఐ యాక్టు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. జగదీష్ అన్నారు. స్థానిక టోల్‌ప్లాజా, టంగుటూరులో గురువారం ఆయన వాహన తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు, బిల్లులు లేని, సీఎఫ్ ఫీజు, ఓవర్ లోడుతో వెళుతున్న 77 వాహనాలను తనిఖీ నిర్వహించి రూ. 1,50, 000 వేల రూపాయలు ఈ చలానా ద్వారా జరిమాన విధించారు. గ్రానైటు తరలిస్తున్న ఓ లారీని సీజ్ చేశారు.

రైతులకు స్ప్రేయర్లు, స్ప్రింక్లర్లు పంపిణీ


రైతులకు యంత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

పీసీపల్లి: సబ్సిడీ యంత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు గురువారం స్థానిక ఆర్‌బీ లో అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయనంతగా రైతుల కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల కోసం పెట్టుబడి సాయం, సబ్సిడీపై ట్రాక్టర్లు, యంత్రాలు అం దజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి , ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి, వాటర్‌షెడ్ పీఓ రాజేష్, జేఈ మల్లికార్జున, నాయకులు కొండారెడ్డి, కృష్ణా రెడ్డి, పరిమి వెంకట్రావ్, మోహన్ తదితరులు ఉన్నారు.

సైనికుల్లా పనిచేయండి


మాట్లాడుతున్న రాష్ట్ర కోఆర్డినేటర్ శివశంకర్‌రెడ్డి


హాజరైన వైఎస్సార్ సీపీ గృహ సారథులు, కన్వీనర్లు, నాయకులు

- రానున్న ఎన్నికల్లో జగనన్న సైన్యం కన్వీనర్లు, గృహసారథులే
- ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలి
- ప్రతి ఒక్కరికీ మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం
- జేసీఎస్ కన్వీనర్ల రాష్ట్ర కో ఆర్డినేటర్ శివశంకర్‌రెడ్డి

కందుకూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరు పున గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, జేసీ ఎస్ కన్వీనర్లు గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచే యాలని జేసీఎస్ కన్వీనర్ల రాష్ట్ర కో ఆర్డినేటర్ శివశం కర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ స్థాయి జేసీఎస్ నమోదు శిబిరం గురువారం స్థానిక వెంగమాంబ పంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివశంకర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మూరి కనకారావుమాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఇం టికి వెళ్లేలా రూపకల్పన చేశారని వివరించారు. ప్రతి ఇంట్లో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎమ్మె ల్యేలు నిత్యం ప్రజల్లో ఉండే విధంగా ముఖ్యమంత్రి ఆలోచన చేశారన్నారు. నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధిని బుక్‌లెట్‌ల రూపంలో అందిస్తామని, దీన్ని ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, మరి కొన్ని నెలల్లోనే ఎన్నికలు రానున్న నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పనిచేసే గృ హ సారథులు, సచివాలయ కన్వీనర్లు కీలకప్రాత పోషించాలన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం విద్య, సీబీఎస్ఈ సిలబస్ వంటి వినూత్న మార్పులు తీసుకొస్తే వాటిని కోర్టులకు వెళ్లి అడ్డుకో వాలని చూశారని చెప్పారు. పవన్‌కళ్యాన్, చంద్ర బాబునాయుడు వంటి వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. విద్యపైనే రూ. 52వేల కోట్లు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభు త్వమన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో ప్రస్తుతం ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. గృహసారథులు, కన్వీనర్లు తమ పేర్ల నమోదు కోసం జేసీఎస్ సైన్యం యాప్‌ను తీసుకొచ్చిందని చెప్పారు. గృహ సారథులంతా ఈ యాప్‌లో కచ్చి తంగా నమోదు చేసుకోవాలని, మండల జేసీఎస్ కన్వీనర్లు దీన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తరువాత పార్టీ కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సమాచారం నేరుగా క్షేత్రస్థాయికి అందిస్తామని వివరించారు. కావున సెప్టెంబర్ 10వ తేదీ లోగా ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా యాప్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి–ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి పనులు నియో జకవర్గంలో పెద్ద ఎత్తున జరుగతున్నాయని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో శిలాఫలకానికి పరిమితమైన రామాయప ట్నం పోర్టును ప్రస్తుత ప్రభుత్వం శరవేగంతో పూర్తి చేస్తుందన్నారు. డిసెంబర్‌కు మొదటి షిప్‌ను నిలిపేం దుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. దీనిపై కూడా ప్రతిపక్షాలు అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పట్టణంలో రూ. 32 కోట్లతో ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్నా అభివృద్ధి ప్రతిపక్షాల కళ్లకు కనిపిం చడం లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యక ర్తను ఆదుకోవడమే లక్ష్యంగా ఆలోచన చేస్తున్నారని, దీనిలో భాగంగానే ప్రస్తుతం బీమా సౌకార్యాన్ని కలి ్పస్తున్నారని వివరించారు. కందుకూరు మున్సిపాలిటీ, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివా రిపాలెం, కందుకూరు మండలాల జేసీఎస్ కన్వీనర్లు ముప్పవరపు కిశోర్, ఎలిచర్ల ధనకోటి, కిశోర్, అనుమోలు వెంకటేశ్వర్లు, వరికూటి కృష్ణారెడ్డి, చీమల రాజా, గృహసారధలు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పనే లక్ష్యం

- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: మార్కెట్‌లో దళారుల ప్రమేయాన్ని అడ్డుకుని రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యంగా ధరల స్థిరీక రణ నిధి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఏఎంసీ ఆవరణలో గురువారం జరిగిన ధరల స్థిరీకరణ నిధి సమావేశంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్, నియోజ కవర్గ పరిశీలకుడు కొమ్మూరి కనకారావు మాదిగతో కలిసి పాల్గొన్నారు. పంటలకు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలు, ప్రభుత్వ మద్దతు ధరలకు మధ్య వ్యత్యాసాలను రైతులు, వ్యాపారులను అడిగి తెలు సుకున్నారు. మిరప, మినుము, పత్తి, కంది వంటి పంటలకు ప్రభుత్వ మద్దతు ధరలు పెంచేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరడంతో ఆ మేరకు తీర్మానం చేశారు. ఈ తీర్మానాలను ప్రభుత్వం దృ ష్టికి తీసుకువెళతామన్నారు. వ్యవసాయ సీజన్‌లో అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.

పీఎం–అజయ్ పథకం కింద విత్తనాలు పంపిణీ

ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు ప్రధాన మంత్రి అనసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం (పీఎం–అజయ్) కింద 71 మంది రైతులకు రూ.10వేల విలువైన నవధాన్యాల విత్తనాల కిట్లను కనకారావుమాదిగ, ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిలు అం దజేశారు. కనకారావుమాదిగ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఈ కిట్లను అందజేస్తుం దన్నారు. పూర్వీకులు పాటించిన వ్యవసాయ పద్ధతులను పాటించి భూమిని సారవంతం చేయడం వల్ల ఆరోగ్యవంతమైన పంటలను పండిం చవచ్చునని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల ఎదురౌతున్న ఇబ్బందులను రైతులు గమనించాలని, మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులే మేలని వివరిం చారు. విత్తనాల కిట్లను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ మార్కెట్‌లో ఔట్‌సోర్సింగ్ విధానంలో చెక్‌పోస్టుల వద్ద సెక్యూరి టీగార్డులుగా పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం నూతనంగా రూపొందించిన యూనిఫాంను పం పిణీ చేశారు. ఏఎంసీ కార్యదర్శి ఎం శ్రీనివాసులు, జెడ్‌బీఎస్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరశిం గరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈఓ పీటీ సెల్వీ, వ్యవసా యశాఖ ఏడీఏ అనసూయ, పలుశాఖల ఏఓలు, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి


నిరసన తెలుపుతున్న నర్రమారెళ్ల గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: దళితుల భూములను ఆక్రమించిన టీడీపీ నాయకుడు గుంటుపల్లి శ్రీనివాసులుతో పాటు ఇతర వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, గ్రామస్తులు గుంటుప ల్లి చెంచురామయ్య డిమాండ్‌చేశారు. ఈసందర్భం గా గురువారం ఆక్రమమిత భూముల వద్ద వారు కాలనీవాసులతో కలిసి నిరసన చేపట్టారు. నర్రమా రెళ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గుంటుప ల్లి శ్రీనివాసులు మండలంలోని ఇనిమెర్ల, గుమ్మనం పాడు వగ్గంపల్లె రెవెన్యూ గ్రామాల పరిధిలో దళి తులు సాగుచేసుకుంటున్న భూమిని అక్రమంగా బినామీ పేర్లతో ఆన్‌లైన్ చేయించుకున్నాడన్నారు. నర్రమారెళ్ల గ్రామంలో 68.33 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్‌మెంట్ కమిటీ తీర్మానం లేకుండా అక్రమంగా అధికారులను లోబరుచుకుని గ్రామం లో లేనివారిపేరుతో పట్టాలు సృష్టించి ఆన్‌లైన్ చేయించుకుని భూములను కౌలుకు ఇచ్చి కౌలు సొమ్ము దిగమింగుతున్నాడన్నారు. అదేవిధంగా గుమ్మనంపాడు, వగ్గంపల్లెలో కూడా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నట్లు తెలిపారు. దీనిపై జిల్లా అధికా రుల ఆదేశాలతో విచారణ జరిపిన గత తహసీల్దార్ చనుమాల ఉష ఆపట్టాలు బోగస్‌వని విచారణలో తేల్చారని విషయాన్ని కలెక్టర్, రెవెన్యూశాఖ దృష్టికి తీసుకుపోయినా నేటికి పట్టాలు రద్దు చేయలేదని, అక్రమ పట్టాల రద్దులో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడి దొంగపట్టాలు సృష్టించిన శ్రీనివాసులు, అధికారు లపై చర్యలు తీసుకుని దొంగ పట్టాలను రద్దు చేసి పేద దళితులకు పంపిణీ చేయాలని వైస్ ఎంపీపీ ఏసురత్నం, గ్రామ నాయకులు గుంటుపల్లి చెంచు రామయ్య, కాలనీవాసులు కోరుతున్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం

కనిగిరి రూరల్: అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిం చి, ప్రజలకు పథకాల గురించి వివరించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరువేరుతుందన్నారు. ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకా లను మండల స్థాయి అధికారులు శాఖల వారీగా ప్రజా ప్రతినిధులకు సచివాలయ సమావేశాల్లో వివ రించాలని తెలిపారు.

వ్యవసాయాధికారులపై ఎంపీటీసీ ధ్వజం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షే మానికి ఎంతో చేస్తున్నారు.. కేవలం ఆర్‌బీకేలోని వ్యవసాయ సిబ్బంది వల్లే మన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని బడుగులేరు ఎంపీటీసీ కోటమ్మ ధ్వజమెత్తారు. బడుగులేరు సచివాలయంలో వ్యవ సాయ సిబ్బంది వైఖరితో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పంట నష్టప రిహారం జాబితాలో అర్హులకు అన్యాయం జరిగిం దని తీవ్రంగా మండిపడ్డారు. ఆర్‌బీకేలో వ్యవ సాయ సిబ్బందిపై తక్షణం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన ఎంపీపీ ప్రకా శం..తక్షణం విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఏఓ పి.జోత్స్నాదేవిని ఆదేశిం చారు. ఏఓ జోత్స్నాదేవి, ఉద్యాన శాఖాధికారి అం జిలిబాయిలు వారి శాఖల గురించి మాట్లాడారు. ఆర్‌అండ్‌బీ జేఈ ఫిరోజ్ మాట్లాడుతూ కనిగిరి కలగ ట్ల రోడ్డుకు రూ. 11 కోట్లు మంజూరైయ్యాయని త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. గురువాజీపేట పీహెచ్‌సీలో రూ. 50 లక్షలతో ల్యాబ్ నిర్మాణం జరు గుతున్నట్లు చెప్పారు. విద్యాశాఖ అధికారి ఉడు ముల నారాయణరెడ్డి మాట్లాడుతూ నాడు– నేడు రెండు ఫేజ్‌ల్లో 81 పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లను ఛిద్రం చేస్తున్న గ్రానైట్ ఫ్యాక్టరీలు, యజమానులపై చర్యలు తీసు కోవాలని వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. బొట్టికిర్లపాడు, గురువాజీపేట రోడ్డును మరమ్మత్తు చేయించాలని ఉప సర్పంచ్ సిద్ధారెడ్డి కోరారు. ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జున రావు, వైస్ ఎంపీపీలు జి. ధనుంజయ్, ఎల్ తిరుప తిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, సర్పం చ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య, సీడీపీఓ సరోజని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం



విద్యార్థులకు కాన్వకేషన్‌లు అందజేస్తున్న కళాశాల సెక్రటరీ, సీపీ కదిరి పార్థసారథి

సీఎస్‌పురం (పామూరు): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి చేపట్టిన ప్రత్యేక చర్య లతో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా హబ్‌గా మారిందని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారది అన్నారు. మండ లంలోని శీలంవారిపల్లెలోని కదిరి బాబూరావు వ్యవ సాయ కళాశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ పార్థసారది మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన వన కళాశాలలు మారుమూల ప్రాంతాలకు వరం లాంటివన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదని భావించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం పైగా నిధులను కేటాయిం చారన్నారు. అదేవిధంగా అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీ విద్యాదీవెన, జగనన్న కానుక మొదలైన పథకాలతో విద్యార్థుల కుటుంబాలకు దన్నుగా నిలిచారన్నారు. వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల డీన్‌లు డాక్టర్ సున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసా ధనకోసం ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. ఈసంద ర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను పం పిణీచేశారు. కేవిఎస్ఎల్ స్కూల్‌ప్లస్ చైర్మన్ ఇరగని చలపతిరావు, మాజీ ఎంపీటీసీ ఎం కాశిరెడ్డి, టి.బా బూరావు, పట్నం తిరుపతయ్య, సున్నా నారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి


ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన ఎన్నికల సిబ్బంది


ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ రంగనాథ్

సింగరాయకొండ: మండలంలో జరుగుతున్న పం చాయతీ ఉప ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా తెలిపారు. పాకల పంచాయతీ సర్పంచ్, మూలగుం టపాడు 10వ వార్డు, సింగరాయకొండ పంచాయతీ 16వ వార్డుకు ఉప ఎన్నిక జరుగుతుండగా పాకలలో 5 గురు అభ్యర్థులు, సింగరాయకొండ 16వ వార్డుకు ఇద్దరు అభ్యర్థులు, మూలగుంట పాడు 10 వ వార్డుకు ముగ్గురు పోటీలో ఉన్నార న్నారు. ఉదయం పోలింగ్, కౌంటింగ్ నిర్వహణపై ఎన్నికల అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ ఎన్నికలకు 20 మంది ప్రిసైడింగ్ అధికారులు, ముగ్గురు రిటర్నింగ్ అధి కారులు, 50 మంది సహాయ సిబ్బందిని నియమిం చామని వివరించారు. బ్యాలెట్ బాక్స్, బ్యాలట్ పేపర్లు, ఓటర్ల జాబితాలు, ఎన్నికల సామగ్రి సిద్ధం చేశామని వాటిని శుక్రవారం ఎన్నికల సిబ్బందికి అందజేయనున్నట్లు ఎంపీడీఓ జమీ ఉల్లా వివరిం చారు.

ఓటర్లను ప్రలోభ పెడితే కఠిన చర్యలు

సింగరాయకొండ: ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపరిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ దాచేపల్లి రంగనాథ్ అన్ని రాజకీయ పార్టీల వారిని హెచ్చరించారు. పాకల, సింగరాయకొండ, మూలగుంటపాడులో జరుగుతున్న ఉప ఎన్నికల ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛ నీయ సంఘటనకు పాల్పడినా చర్యలు తప్పవ న్నారు. ఎన్నికల్లో ప్రజలు పోలీసులకు పూర్తి సహ కారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లను ప్రలో భపరిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. స్ట్రైకింగ్ ఫోర్స్‌లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు, చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎస్సై టి. శ్రీరామ్, ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా, స్పెషల్ బ్రాంచి ఏఎస్సై కృష్ణదాస్ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కనిగిరి రూరల్: శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కేర్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో శివారు ప్రాంతాల్లో బోర్‌వెల్ ఏర్పాటుకు గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ప్రాధాన్యతగా బోర్లు వేసేందుకు కేర్ ఇండియా సంస్థ ముందుకు రావడాన్ని కొనియా డారు. సంస్థ ప్రతినిధులు బాబీ జాన్, అమర్‌కుమార్, ప్రసాద్, జాన్, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం


ఎంపీడీఓను సన్మానిస్తున్న ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు

కనిగిరి రూరల్: ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అం దుకున్న కనిగిరి ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డిని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, గాలిబోయిన ధనుంజయ్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య, ఎస్‌కే రహమత్ బాషా, ఫ్రాన్సిస్‌బాబు, అరవింద, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సర్పం చ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయండి


మాట్లాడుతున్న ఆర్డీఓ అజయ్ కుమార్

కనిగిరి రూరల్: ఓటర్ల జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్డీఓ తోట అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో తహసీల్దార్ లకు, సూపర్‌వైజర్లు, బీఎల్వోలకు ఫీల్డ్ వెరిఫికేష న్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి తెలిపారు. ఒకే ఇంట్లో పదికి పైగా ఓటు ఉం టే తక్షణం దానిపై సమగ్ర పరిశీలన చేయాల న్నారు. డబుల్ ఓట్లు, డూప్లికేట్ ఓట్లు ఉండే తక్షణం పరిశీలించి తొలగింపు చర్యలు తీసుకో వాలని తెలిపారు. బీఎల్ఏల సహకారంతో సూప ర్‌వైజర్ల పర్యవేక్షణలో ఇంటింటి సర్వే ప్రక్రియ వేగ వంతం చేసి ఈనెల 21 లోగా పూర్తి చేయాలని ఆదే శించారు. ఓట్ల చేర్పులు, మార్పులు, ఫారం 6, 7,8ల గూర్చి అవగాహన కల్పించాలన్నారు. భూ రీ సర్వే వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై తహ సీల్దార్‌కు తగు సూచనలు చేశారు. ఆరు మండలాల తహసీల్దార్‌లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

44 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం జరిగిన వేలంలో 44 పొగాకు బేళ్లు వ్యాపారులు వివిధ కారణాల వలన తిరస్కరిం చారు. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామా లకు చెందిన రైతులు 1276 బేళ్ళను వేలాని తీసు కురాగా వాటిలో 1232 కొనుగోలు జరిగగా, 44 పొగాకు బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 273 కాగా, కనిష్ట ధర రూ. 160 పలకగా, సరాసరి రూ. 260. 04 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 38 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి


కిట్లు పంపిణీ చేస్తున్న పీడీ సుబాషిని, ఏఓ

టంగుటూరు: ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా పీడీ సుభాషిని అన్నారు. మండలం లోని మర్లపాడు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ కమిటీ ఆధ్వ ర్యంలో ఎస్సీ రైతులకు ప్రధామ మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ పథకంలో గురువారం రూ. 10 వేల రూపాయల కిట్లు అందించారు. పీఎం, డీఎస్ విత్తనా లను, సీట్ కిట్, కిచెన్ కిట్స్, లింగాకార బుట్టలు, డ్రమ్ములు, పట్టలు అందిస్తారన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూర గాయలు అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేస్తార న్నారు. ఏఓ స్వర్ణలత, సిబ్బంది వెంకట్రావు, విజయ లక్ష్మి, శృతి, సీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ, అటవీ భూము లను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై తగు చర్యలు తీసు కుంటామని ఆర్డీఓ తోట అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని గోగులపల్లెవద్ద ప్రభుత్వ, అటవీ భూములను దున్ని సాగుచేస్తున్నారని ఇటీవల గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం ఆర్డీఓ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రికార్డు లను పరిశీలించిన ఆయన నివేదికను ఇవ్వాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయన వెంట తహసీ ల్దార్ షేక్.నాగూర్‌మీరా, రీసర్వే డీటీ రమేష్, వీఆర్ఓ కె.మాల్యాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

కనిగిరి రూరల్: ప్రభుత్వం దివ్యాంగులకు రుణాలు అందచేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకో వాలని దివ్యాంగుల సంక్షేమ సంఘ నియోజకవర్గ కార్యదర్శి వేగినాటి వెంకట సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 60 లోపు దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ ద్వారా పొందిన విభిన్న ప్రతిభావంతులు ఈనెల 25 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 08592 281310 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

స్టడీ చైర్స్ అందజేత


దాతలు అందించిన స్టడీ చైర్స్‌తో విద్యార్థులు

పీసీపల్లి: మండలంలోని నేరేడుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 10 తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి, శాస్త్రవేత్త మీసరగుళ్ల బ్రహయ్య 28 మంది విద్యా ర్థులకు రూ.25000 వేల విలువైన స్టడీ చైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు భవిష్యత్లో మరింత సహకారం అందిస్తానని తెలిపారు. హెచ్‌ఎం అంజలీదేవి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం మరువలేనిదన్నారు. పేరెంట్ కమిటీ చైర్మన్ జి.రమణారెడ్డి, ఉపా ధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

కొండపి: స్థానిక పంచాయతీలోని బీసీ కాలనీలో పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను పట్టుకుని రూ. 9780 నగదు స్వాధీనం చేసినట్లు ఎస్ఐ వైవీ రమ ణయ్య గురువారం తెలిపారు. పట్టుబడిన జూదరులపై కేసులు నమోదు చేసి శుక్రవారం జూదరులను కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. పేకాట ఎక్కడ ఆడుతున్నా ప్రజలు సమాచారం ఇవ్వాలని, అసాంఘిక చర్యలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేదిలేదని ఎస్ఐ హెచ్చరించారు.